క్లుప్తంగా

బైండోవర్ నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న సీఐ సోమయ్య

గిద్దలూరు రూరల్: బైండోవర్ అయిన వ్యక్తులు ఫోర్త్ ఫ్యూచర్ ఆఫ్ బాండ్స్‌పై అవగాహన కలిగి, నిబంధనలు పాటించాలని సీఐ వైవీ సోమయ్య స్పష్టం చేశారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌంటింగ్ సమయంలో లేదా ఫలితాలు వెల్లడించిన తర్వాత బైండోవర్‌లో ఉన్నవారు అల్లర్లకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గిద్దలూరు మండలంలో మొత్తం 600 మందిని బైండోవర్ చేసి ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై తోట వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనకనమిట్లలో చలివేంద్రం ఏర్పాటు

కొనకనమిట్ల: మండల కేంద్రమైన కొనకనమిట్ల బస్టాండ్ సెంటర్లో మాజీ సర్పంచ్ పునుగోటి నారాయణమ్మ, వైఎస్సార్ సీపీ నాయకుడు పునుగోటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ప్రారంభించారు. వేసవి ముగిసే వరకు ప్రయాణికులకు, బాటసారులకు మినరల్ వాటర్ అందజేయనున్నట్లు దాతలు తెలిపారు.

అధిక శబ్ధాలతో బైక్‌లు నడిపితే చర్యలు



పోలీసులు సీజ్ చేసిన స్పోర్ట్స్ బైక్

కంభం: బుల్లెట్ బైక్‌ల సైలెన్సర్లు మార్పు చేసి అధిక శబ్ధాలతో ప్రజలను ఇబ్బంది పెడితే సీజ్ చేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై పులి రాజేష్ హెచ్చరించారు. గురువారం తనిఖీల్లో పట్టుబడిన పలు బుల్లెట్ వాహనాలు, స్పోర్ట్స్ బైకులకు జరిమానా విధించి, వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బైకులు కొనుగోలు చేసేటప్పుడు ఉన్న సైలెన్సర్లనే వినియోగించాలని స్పష్టం చేశారు.

అదుపు తప్పి కారు బోల్తా

మార్కాపురం రూరల్: మార్కాపురం మండలం రాయవరం మెడికల్ కాలేజీ వద్ద కారు టైరు పేలడంతో అదుపు తప్పి బోల్తాపడిన సంఘటన గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ తెలిపిన వివరాల ప్రకారం కొనకనమిట్ల నుంచి మార్కాపురం వైపునకు వస్తున్న ఇన్నోవా కారు టైరు పేలి అదుపుతప్పి బోల్తా పడింది. కొనకనమిట్ల టీడీపీ మండల పార్టీ కన్వీనర్ మోరబోయిన బాబూరావుకు స్వల్పగాయాలయ్యాయి. వీరిని మార్కాపురం జీజీహెచ్‌కు తరలించారు.

నేడు వైఎస్సార్ సీపీ మండల సమావేశం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ మండల నాయకుల సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో జరుగుతుందని జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి తెలిపారు. సమావేశానికి వైఎస్సార్ సీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ హాజరవుతారని చెప్పారు. మండలంలోని 25 పంచాయతీల్లో ఉన్న వైఎస్సార్ సీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు.

అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలో నిక్షిప్తం



బేస్తవారిపేటలో ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు(ఫైల్)

- గిద్దలూరు నియోజకవర్గంలో భారీగా పెరిగిన పోలింగ్ శాతం
- 2019లో 81.72 శాతం, 2024లో 84.74 శాతం నమోదు
- నియోజకవర్గంలో ఓటేసిన మహిళలు 1,02,809, పురుషులు 1,00,318

బేస్తవారిపేట: సార్వత్రిక ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో నమోదైన 2,39,710 ఓటర్లలో మహిళలు 1,02,809, పురుషులు 1,00,318, ఇతరులు 9 మంది ఓటు వేశారు. అత్యధికంగా అర్ధవీడు మండలంలో 88.24, గిద్దలూరు రూరల్‌లో 87.07, రాచర్ల మండలంలో 85.89, బేస్తవారిపేట మండలంలో 84.95, కంభం మండలంలో 83.52, కొమరోలు మండలంలో 83.28, తక్కువగా గిద్దలూరు నగర పంచాయతీలో 77.28 శాతం పోలింగ్ నమోదైంది. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమూ ఉండగా.. బూత్‌ల వారీగా పోలింగ్ సరళి ఈ విధంగా ఉంది.

అర్ధవీడు మండలం

బూత్ నం.	పురుషులు	స్త్రీలు	పోలైన ఓట్లు
1	400	369	769
2	300	284	584
3	480	431	911
4	526	457	983
5	426	397	823
6	348	377	725
7	505	492	997
8	522	561	1083
9	495	546	1041
10	442	441	883
11	434	418	852
12	381	395	776
13	395	402	797
14	356	343	699
15	491	505	996
16	344	353	697
17	314	329	643
18	552	523	1075
19	522	540	1062
20	451	454	905
21	332	336	668
22	489	435	924
23	405	391	796
24	495	528	1023
25	569	580	1149
26	429	432	861
27	351	355	706
28	379	408	787
29	408	424	832

కంభం మండలం

30	435	437	872
31	396	377	773
32	377	429	806
33	275	277	552
34	169	145	314
35	350	427	777
36	273	301	574
37	298	320	618
38	347	364	711
39	342	429	771
40	441	474	915
41	478	458	936
42	126	134	260
43	401	399	800
44	330	306	636
45	329	315	644
46	300	301	601
47	304	321	626
48	287	307	594
49	202	213	415
50	368	401	769
51	303	309	612
52	289	293	582
53	283	267	550
54	284	250	534
55	434	423	857
56	363	367	730
57	403	440	843
58	350	403	753
59	495	474	969
60	390	411	801
61	345	360	707
62	457	423	880
63	345	381	726
64	412	430	842
65	299	305	604
66	442	444	886
67	409	373	782
68	420	405	825
69	472	491	963
70	268	288	556
71	376	451	827
72	375	459	834
73	368	395	763
74	309	333	642

బేస్తవారిపేట మండలం

75	455	468	923
76	336	355	691
77	361	400	762
78	246	254	500
79	229	251	480
80	291	330	621
81	290	319	609
82	230	285	515
83	308	307	615
84	331	314	645
85	337	345	682
86	314	324	638
87	244	297	541
88	217	224	441
89	229	201	430
90	358	418	776
91	353	317	670
92	247	250	497
93	324	377	701
94	344	346	690
95	359	308	667
96	321	301	622
97	216	234	450
98	345	319	664
99	350	359	709
100	258	251	509
101	271	292	563
102	253	253	506
103	343	367	710
104	497	495	992
105	257	337	594
106	255	280	535
107	326	313	639
108	273	283	556
109	509	477	986
110	320	323	643
111	294	297	591
112	160	150	310
113	322	302	624
114	254	294	548
115	333	351	684
116	374	380	754
117	409	393	802
118	436	365	801
119	455	415	870
120	261	275	536
121	263	269	532
122	460	430	890
123	298	281	579
124	436	455	891
125	292	262	554
126	305	263	568
127	261	274	535
128	320	300	620
129	298	273	571

రాచర్ల మండలం

130	434	417	851
131	371	442	813
132	433	444	877
133	289	301	590
134	236	290	526
135	280	303	583
136	362	378	740
137	447	469	916
138	371	381	752
139	286	285	571
140	290	286	576
141	270	283	553
142	310	294	604
143	359	381	740
144	291	295	586
145	481	506	987
146	382	398	777
147	330	371	701
148	270	278	548
149	186	219	405
150	540	599	1139
151	395	393	788
152	415	419	834

153	331	336	667
154	404	402	806
155	294	352	676
156	200	207	407
157	333	297	630
158	380	411	791
159	266	278	544
160	450	443	893
161	351	404	755
162	226	248	474
163	358	422	780
164	339	351	690

గిద్దలూరు మండలం

బూత్	పురుషులు	స్త్రీలు	ఓట్లు
165	495	537	1032
166	278	292	570
167	409	391	800
168	303	288	591
169	364	341	705
170	486	456	942
171	282	303	585
172	278	298	576
173	408	454	862
174	355	371	726
175	413	379	792
176	407	386	793
177	360	379	739
178	324	350	674
179	350	382	732
180	366	393	759
181	360	393	753
182	208	204	412
183	392	423	815
184	294	321	615
185	444	494	938
186	310	330	640
187	315	304	619
188	288	297	585
189	360	382	742
190	291	296	587
191	289	286	575
192	312	343	655
193	371	393	764
194	408	396	804
195	303	327	630
196	377	388	765
197	313	441	754
198	353	369	722
199	543	563	1106
200	383	395	778
201	389	392	781
202	419	400	819
203	515	552	1067
204	456	467	923
205	456	544	1000
206	515	552	1067
207	569	636	1205
208	369	328	697
209	382	416	798
210	407	428	835
211	402	527	929
212	295	305	600
213	296	290	586
214	372	396	768
215	278	275	553
216	278	267	545
217	320	304	625
218	267	270	537
219	403	427	830
220	424	449	874
221	269	272	541
222	265	262	527
223	427	422	849
224	320	350	670
225	295	316	611
226	348	336	684
227	310	305	615
228	491	474	965
229	301	334	635
230	288	272	560
231	262	264	526
232	280	292	572
233	402	370	772
234	620	405	1025
235	496	427	923
236	329	315	644
237	331	323	554
238	399	388	787
239	437	440	877
240	483	506	989
241	349	325	674
242	370	355	725
243	354	351	705

కొమరోలు మండలం

244	509	521	1030
245	282	260	542
246	273	371	644
247	331	245	576
248	361	332	693
249	512	490	1002
250	302	328	630
251	515	461	976
252	453	424	877
253	238	263	501
254	264	302	566
255	292	302	594
256	326	353	679
257	211	221	432
258	327	357	684
259	301	316	617
260	322	367	689
261	388	419	807
262	332	335	667
263	420	439	859
264	371	349	720
265	342	381	723
266	412	460	872
267	379	385	764
268	272	294	566
269	269	316	585
270	383	422	805
271	306	312	618
272	375	536	911
273	370	387	757
274	242	231	473
275	341	366	707
276	182	179	361
277	273	272	545
278	248	250	498
279	130	152	282
280	302	280	582
281	294	307	601
282	339	357	696
283	477	486	963
284	344	308	652

భక్తిశ్రద్ధలతో చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు



ఉత్సవంలో చెన్నకేశవస్వామి

కొనకనమిట్ల: మండలంలోని పెదారికట్ల గ్రామంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి, పార్వతి సమేత రాజనగరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వేడుకగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం చెన్నకేశవస్వామికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య మంగళ వాయిద్యాలతో స్వామి వారిని ఎల్ల టేనుగు వాహనంపై ఊరేగించారు. ఉత్సవ ఉభయదాతలుగా గొంటువారిపల్లి, మూలెవారిపల్లి గ్రామస్తులు వ్యవహరించారు. వేదపండితులు నంద్యాల వెంకట కృష్ణ కిరణ్, నుదురుపాటి వెంకటకృష్ణారావు స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శుక్రవారం శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి



బేస్తవారిపేటలో ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారులు పృథ్వీరాజ్, కావ్య

బేస్తవారిపేట: డెంగీ జ్వరంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారులు పృథ్వీరాజ్, కావ్య సూచించారు. ప్రపంచ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక జంక్షన్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ.. గృహాల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉంచుకోవడం, ఇంటి పరిసరాల్లో తాగిపడేసిన కొబ్బరి బొండాలు, టైర్లు, నీటి తొట్లలో వర్షం నీరు నిల్వ చేరడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయన్నారు. మంచినీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో డెంగీ దోమలు పెరిగి వ్యాప్తి చెందుతాయన్నారు. దోమల ద్వారా సంక్రమించే వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ హబీబ్‌ఖాన్, హెచ్‌ఈఓ కళావతి, సబ్‌యూనిట్ అధికారి నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పొదిలి: జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉప్పలపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ శరత్ చంద్ర, సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణ ర్యాలీని ప్రారంభించారు. డెంగీ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని కోరారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

మార్కాపురం టౌన్: ప్రజలందరూ డెంగీ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని డీఐఎంహెచ్‌ఓ డాక్టర్ కె.పద్మావతి సూచించారు. గురువారం జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు రాకుండా చూసుకోవాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆర్.నాగేంద్రరెడ్డి మాట్లాడుతూ ఇంటి ముందు మురుగు కుంటలు లేకుండా చూసుకోవాలని, చెత్తా, చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. మురుగు కాలువలో దోమలు పెరగకుండా కిరోసిన్ చల్లాలని తెలిపారు. డెంగీ జ్వరానికి త్వరగా చికిత్స తీసుకోవడం ద్వారా మరణాలను తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్‌చంద్ర, శ్రవణ్‌తేజ, హర్షవర్ధన్‌రెడ్డి, డీపీఎంఓ సాంబిరెడ్డి, ఎంపీహెచ్‌ఎస్ ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

గజ్జలకొండలో..

గజ్జలకొండ హాస్పిటల్ పరిధిలోని రాయవరంలో డాక్టర్ సాయిచరణ్‌తేజ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు జాగ్రత్తలు తెలిపారు. హెచ్‌ఈఓ శ్రీకాంత్, ఎంపీహెచ్‌ఎస్ పెద్దన్న, హెచ్‌వీ విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పలపాడులో ర్యాలీలో పాల్గొన్న వైద్యారోగ్య సిబ్బంది



మార్కాపురం ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్‌ఓ పద్మావతి

వేణుగోపాలునికి బ్రహ్మోత్సవ వైభవం

ఉలవపాడు: ఉలవపాడులో వెలసియున్న రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉలవపాడు తిరునాళ్లగా పేరుగాంచిన ఈ ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. 17వ తేదీ రాత్రి అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రసాద్ తెలిపారు. 18న ఉదయం 10.30 గంటలకు ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు చప్పర సేవ, శేషవాహనం, 19న ఉదయం 9.30 గంటలకు చప్పరసేవ, రాత్ర 9 గంటలకు హంసవాహనం, 20న ఉదయం 9.30 గంటలకు చప్పరసేవ, రాత్రి 9 గంటలకు హంసవాహనం , 21న రాత్రి 8 గంటలకు పొన్నమాను, రాత్రి 2 గంటలకు హనుమంతసేవ, 22న రాత్రి 8 గంటలకు మోహినీ ఉత్సవం, రాత్రి 2 గంటలకు గరుడవాహనసేవ, 23న ఉదయం 9 గంటలకు సూర్యప్రభ వాహనం, సాయంత్రం 6 గంటలకు చంద్రప్రభ వాహనం, తెల్లవారుఝామున 4 గంటలకు ఏనుగుసేవ, 24న ఉదయం 10 గంటలకు స్వామి కళ్యాణం, సాయంత్రం 5 గంటలకు రథోత్సవం, 25న ఉదయం 9 గంటలకు చప్పరసేవ, రాత్రి 9గంటలకు దొంగలదోపు, 26న ఉదయం 9 గంటలకు ముసుగుల సేవ, రాత్రి 9 గంటలకు ధ్వజారోహణం, 27న రాత్రి 9 గంటలకు ఏకాంత సేవతో ఉత్సవాలు ముగుస్తాయి.

సాంస్కృతిక కార్యక్రమాలు ఇవీ...

ఉత్సవాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. 21న రాత్రి 9 గంటలకు భరతనాట్యం, 22న రాత్రి 9 గంటలకు దేవనర్తకి పూర్తి నాటకం, 23న 8 గంటలకు కోలాటం ప్రదర్శన, 10 గంటలకు రామాంజనేయ యుద్ధం సీను ప్రదర్శన, 11 గంటలకు గయోపాఖ్యానం యుద్ధ సీను ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని కోరారు.

రూ.20 లక్షలతో ఆలయ ముఖ ద్వారం, కళావేదిక



గంగమ్మతల్లి ఆలయ ముఖద్వారం



సత్రం ముఖద్వారం



కళా వేదిక

కొనకనమిట్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ క్షేత్రంలోని శ్రీకృష్ణ యాదవ అన్నదాన సత్రం అభివృద్ధికి దాతల కృషి అభినందనీయమని సత్రం కమిటీ సభ్యులు పిన్నిక నాగేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వర్లు, ఈర్ల బాలవెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వెలుగొండ స్వామి ఆలయ సమీపంలో నిర్మించిన గంగమ్మతల్లి ఆలయానికి ముఖ ద్వారం, శ్రీకృష్ణ యాదవ అన్నదాన సత్రంలో కళా వేదిక నిర్మాణానికి రూ.20 లక్షల సొంత నిధులు వెచ్చించిన అన్నదాన సత్రం గౌరవాధ్యక్షుడు మోడి ఆంజనేయులు, కోటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. సత్రం బయట ప్రహరీ ఏర్పాటు, ముఖద్వారం నిర్మాణాన్ని నూతన అధ్యక్షుడు, రిటైర్డ్ ఐజీ పిన్నిక హరికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.